తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
15 నవంబర్ 2025
పేజీలు : 08

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- పేదల ఆరోగ్యానికి ఆర్థికభరోసా సిఎంఆర్ఎఫ్
- కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలిచ్చిన తీర్పే నిదర్శనం
- స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 ( జనం సాక్షి ) :** ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంద ని, బికారి నుండి బిలినియర్స్ వరకు ఉన్న మినీ ఇండి యా లాంటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలుఇచ్చిన తీర్పుకాంగ్రెస్ ప్రభుత్వపనితీరుకు నిదర్శనమని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులపంపిణి కార్యక్రమా నికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 198 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుల కు 1కోటి 05లక్షల 37వేల 250రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.

వార్త మెయిన్ 3లో



# శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వం ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- ఖాసీంపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వం ధ్యేయమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఖాసీంపల్లిలో ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో నేరాలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఆధునిక సీసీ కెమెరాల వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఖాసీంపల్లి ప్రాంతంలో పోలీసుల సూచన మేరకు ఏర్పాటు చేసిన16 నూతన సీసీ కెమెరాలు పోలీసుల నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ప్రతి వీధి మూలలో భద్రతా వలయం ఏర్పడి, ప్రజలు ప్రశాంతగా జీవించేందుకు ఇవి తోడ్పడతాయన్నారు. భవిష్యత్తులో కూడా పట్టణ అభివృద్ధికి, భద్రతా ప్రమాణాల పెంపుకు మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సహకారం ఉంటే భూపాలపల్లిని పూర్తిగా స్మార్ట్ అండ్ సెక్యూర్ టౌన్‌గా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్, ఎస్సై సాంబమూర్తి, కాంగ్రెస్ పార్టీ లీడర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 'టీ-ఫైబర్ ' బ్యాటరీలు మాయం

- దొంగతనానికి గురైన బ్యాటరీల విలువ సుమారు 60 వేల రూపాయలు

**మంగపేట నవంబర్ 14(జనంసాక్షి) :** మండలంలోని బుచ్చంపేట గ్రామపంచాయతీలో టి. ఫైబర్ సర్వర్ యూనిట్ బ్యాటరీలు నిర్వహణ సిబ్బంది నిర్లక్ష్యపు వైఖరితో దొంగలు పాలు అయినా ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వార్త మెయిన్ 7లో



# ప్రారంభమైన తాటికొండ బిటి రోడ్డు పనులు

- పనులు మధ్యలో ఆపకుండా పూర్తి చేయాలని కోరుతున్న ప్రజలు
- పనులు ప్రారంభంతో సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని ఇంద్రానగర్ నేషనల్ హైవే నుండి కొత్తపెల్లి, తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు 15 కోట్లతో మంజూరైన బీటీ రోడ్డు పనులను శు క్రవారం సంబంధిత కాంట్రాక్టర్ సూచనల మేరకు సూపర్వైజర్ బత్తిని అజయ్ కుమార్ కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. గత కొన్ని నెలల క్రితం స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రం నుండి తాటికొం డకు వెళ్లే బీటీ రోడ్డు మొత్తం గుంతలమయం కావడం తో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతు న్నారు.ఇటీవల కురిసిన తుఫాన్ తో రోడ్డు గుంతలమ యం కావడంతో పాటు,వరద నీరు రోడ్ల పై వెళ్లడంతో కల్వర్టులు పూర్తిగాదెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని నేషనల్ హైవే నుండి కొత్తపల్లి, తాటికొండ మీదుగా మల్లన్న గండి (తరిగొప్పుల రోడ్డు) వరకు బీటీ రోడ్డు (డబుల్ రోడ్డు) పనులకు ప్రభుత్వం15 కోట్లు మంజూరు చేయగా 7 నెలల క్రితం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.గుంతలమాయమైన రోడ్డు ఇబ్బం ది పడుతున్న ప్రయాణికులు అనేవార్త జనం సాక్షి పేప ర్లో రావడం జరిగింది. వాహనదారులు, ప్రయాణికుల కోరిక మేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. ప్రారం భమైన పనులను మధ్య లో ఆపకుండా త్వరితగతిన పూర్తి చేయా లని ప్రజలు కోరుతున్నారు. ఆలస్యమైన తాటికొండ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాలప్రజలు ఆనందం వ్యక్తంచేస్తూ స్థానిక ఎమ్మెల్యే కడియం కృతజ్ఞతలు తెలిపారు.


తాటికొండ బిటి రోడ్డు గుంతలమయం

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుతో పార్టీ శ్రేణుల సంబరాలు



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనమని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకొని విజయోత్సవాన్ని జరుపుకున్నారు. సోనియా, రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డికి అనుకూలంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి జిల్లా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ల పాత్ర కీలకంగా ఉందని, ప్రచారంలో వారికి అండగా ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రత్యేక కార్యకర్తల బృందాన్ని పంపించడం జరిగిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, అందువల్లే ఈ గెలుపు సాధ్యం అయిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనం అని, కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు.మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలియజేసారు. కార్యక్రమంలో నార్నూర్ మాజీ సర్పంచ్ గజానన నాయక్, మాజీ కౌన్సిలర్ ముర్తుజా, మాజీ పట్టణ అధ్యక్షుడు వసీం, మన్సూర్ ఖాన్,బషీర్ బాయ్, దత్తు,నవీద్ ఖాన్, అప్సర్ ఖాన్, అలీమ్ భాయ్, ఫహీం ప్రవీణ్,నవీన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, కుదురుపాక సురేష్, అట్ల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో గెలుపు ప్రజా పాలనకు నిదర్శనం

### పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్



**పరకాల, నవంబర్ 14 (జనం సాక్షి):**హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సంబరాలు జరిపారు. బాణసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో ఒక బీసీ బిడ్డను నిలబెట్టి గెలిపించారని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలే కాక తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, ఎన్నిక ఏదైనా గెలుపు ఇకనుండి కాంగ్రెస్ పార్టీ దే అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలుపుతూ, గెలుపొందిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ బుజ్జన్న, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మడికొండ చిన్ని, పంచగిరి జయమ్మ, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 14 (జనం సాక్షి)** జాతీయ బాలల దినోత్సవం (జవహర్ లాల్ నెహ్రూ జయంతి) సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రిన్సిపాల్ గా ఆయేషా బేగం, ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులు వ్యవహరించి వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ఉపాధ్యాయులుగా చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకుని వెళ్ళటంలో ఉపాధ్యాయుల కృషి అనిర్వచనీయమైనదని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఈ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల యొక్క నాయకత్వ లక్ష లక్షణాలను పెంపొందించడానికి, వారి యొక్క బాధ్యతలను తెలియజేయడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా కె అద్వైత కేతన, మునిబా, రిజ్వాన, ఎన్ విజయలక్ష్మి, ఏ మన్విత, ఎం రీతిక, ఆర్ భవిత శ్రీ, ఆర్ సహస్ర, ఎన్ స్నికిత శ్రీ, డి అక్షిత్, ఏ శివానంద్, కె సుశాంత్, పిఈటి గా ఎండి ఆయాన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు పుట్టిన వేడుకలు



**ములుగు,నవంబర్14(జనం సాక్షి):**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు పుట్టిన రోజును శాలువా పుష్పగుచ్ఛం మరి యు కేకుతో ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్,డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ రణధీర్ వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్,డెమో సంపత్,సీనియర్ అసిస్టెంట్స్ గణేష్, అన్నపూర్ణ, జూనియర్ అసిస్టెంట్స్ పూజిత, అఖిల్,డ్యాం తిరుపతిరెడ్డి,ఫార్మసీ ఆఫీసర్స్ వినోదర్,హిమ,కిరణ్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్ కిరణ్,సతీష్,అఖిల్,దివ్య, వైద్యాధికారులు ఫార్మసీ సీనియర్ అసిస్టెంట్స్,జూనియర్ అసిస్టెంట్స్మరియు ఆఫీసర్స్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకోవాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. నాగయ్య



**తొర్రూరు, నవంబర్ 14 (జనం సాక్షి) :** తొర్రూరు లో నిర్మాణం పూర్తయినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి చాటుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.నాగయ్య అన్నారు. శుక్రవారం రోజు తోరూర్ మండల కేంద్రంలో తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మించిన 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరుతూ, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులందరితో సామూహిక రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి సందర్భంగా ఈ రిలే నిరాహార దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన నాగయ్య పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభం చేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుభ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరై న నాగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారి సందర్భంగా కొనియాడారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటాన్ని రాజకీయ పోరాటంగా కాకుండా పేదల పోరాటంగా చూడాలని, గౌరవ ఎమ్మెల్యే స్పందించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచి వాళ్ళ అభిమానాన్ని పొందాలని వారి సందర్భంగా అన్నారు. గత ఏడు నెలలుగా పేదలు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించారని, స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేదలు చెట్ల కింద రోడ్లమీద ఉద్యమాలు చేయాల్సి రావడం దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తర్వాత కూడా జనగామలో, వరంగల్లో, హైదరాబాద్ సిటీలో అనేక డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచారని, వాటిని ఆదర్శంగా తీసుకొని ఇక్కడ ఎందుకు పంచరు అని వారు ఎమ్మెల్యేను ప్రశ్నించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైనసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం ఏడు నెలలుగా ఉద్యమాలు చేస్తున్న కూడా పేదలను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వే ఒక్కరోజైనా పేదల పోరాటం కాడికి రాలేదని, పేదల పోరాటాన్ని పట్టించుకోని ఏ ప్రభుత్వం మనగడ సాధించదని వారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు డొనక దర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, బొల్లం మమత, ఎస్ఎఫ్ఐ నాయకులు అమీర్, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుమ, సీనియర్ నాయకులు అఖిల్ మల్లయ్య, సాయిలు,

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పైన ఎస్ కన్వెన్షన్ హాల్ నందు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం చిల్పూర్ దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు తో కలిసి చిల్పూర్ మండ లంలోని వివిధ గ్రామాల కు చెందిన 29 మంది సీఎం ఆర్ఎఫ్ లబ్ధిదారులకు 10,72,500 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలు అనారోగ్య కారణాల వల్ల వివిధ ప్రైవేట్ ఆస్ప త్రిలో చికిత్స చేసుకున్నా ప్రజలకు ముఖ్యమంత్రి సహా యనిధినుండి మండలం లోని వివిధ గ్రామాలకు చెంది న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిం ది.వరంగల్, హన్మకొండ, హైదరాబాద్ లో ఎక్కడైనా ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్సతీసుకుని వాటికిసంబం ధించిన బిల్లులతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి ఎంతోకొంత ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ సమావే శంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ పొట్ల పెల్లి శ్రీధర్ రావు, నాయకులు బాలరాజు, గడ్డమీద సురేష్,చిర్ర నాగరాజు, పోలేపల్లి రంజిత్ రెడ్డి, భూక్య రమేష్ నాయక్, మల్లారెడ్డి, తాళ్ల పల్లి సమ్మయ్య,బానోతు రూప్లా నాయక్,ఉమ్లా నాయ క్, రంగు రమేష్, పేరాల సుధాకర్, రత్నాకర్ రెడ్డి,పార్టీ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు హాజరయ్యారు.

## సామాజిక భద్రత పథకాలపై అవగాహన కార్యక్రమం



**శాయంపేట, నవంబర్ 14 ( జనం సాక్షి)**శాయంపేట మండల కేంద్రం మహిళా సమాఖ్య భవనంలో ,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం పరకాల వారి ఆధ్వర్యంలో, మహిళలందరికీ సామాజిక భద్రత పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి,సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మారపెల్లి క్రాంతి కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శాయంపేట, ఎస్బిఐ బ్యాంక్ క్యాష్ ఆఫీసర్ గుండేటి రాజేష్ మాట్లాడుతూ.. మనం ఏదైనా లోన్ తీసుకునే అవకాశం వచ్చినప్పుడు ఎంత వడ్డీ చెల్లిస్తున్నామో కనీసం అవగాహన ఉండాలి, మరియు మన బ్యాంకు ఖాతా ఎప్పటికప్పుడు స్టేట్మెంట్ చూసుకుంటూ జాగ్రత్తగా ఉండాలని, మరియు చాలా కొత్త కొత్త పద్ధతులలో మోసాలు జరుగుతున్నాయి వాటిని పసిగట్టి జాగ్రత్తగా ఉండాలని అన్నారు, ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా అవసరమని బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ కేవైసీ అప్డేట్ చేయించుకోవాలని సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన, అటల్ పెన్షన్ యోజన, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులకు తమ ఖాతాలకు సంబంధించిన వివరాలను, ఓటిపి ఎవరికి షేర్ చేయొద్దు అని సైబర్ నేరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఒకవేళ సైబర్ క్రైమ్ జరిగినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయవలెనని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మారపేల్లి విజయ్ కుమార్, కల్పన మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యం

## ఎస్ డి ఆర్ సేవలు ప్రశంసనీయం

## సౌకర్యాల ఏర్పాటుకు కృషి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



**ములుగు ప్రతినిధి,నవంబర్ 14(జనంసాక్షి).** అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, అభివృద్ధి విషయంలో అన్ని శాఖలతో పాటు పోలీసుల సహకారం అందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ం గోవిందరావుపేట మండలం చల్వాయి లోని తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లో నూతన జిమ్, ఓపెన్ ఏరియా జిమ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ములుగు జిల్లా లాంటి ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగుల పని చేయడం సాహసం చేయడం లాంటిదేనని, ఏ పని చేసిన ప్రజల మన్ననలు పొందడానికి కృషి చేయాలని అన్నారు. విపత్కర పరిస్థితులలో ఎస్ డి ఆర్ ఎఫ్ చేసిన సేవలు ప్రశంసనీయమని, ములుగు జిల్లాలోని కాకుండా వరంగల్ జిల్లాలో సైతం వారి సేవలను అందించడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని కాపాడే విషయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసం చేయడం గొప్ప విషయమని అన్నారు. కష్టంతోనే ఫలితం దక్కుతుందని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. బెటాలియన్లు కావలసిన సౌకర్యాల ఏర్పాటుకు అనుకూలం కృషి చేస్తానని హామీ ఇస్తూ నూతన రోడ్డు ఏర్పాటు కోసం అంచనాలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. ములుగు జిల్లాలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలు గొప్పగాని రానున్న రోజులలో వారి సేవలు ఇలాగే కొనసాగించాలని కోరారు.

ఈ సందర్భంగా బెటాలియన్ లో కలెక్టర్ మొక్కను నాటారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ బి సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, వరను గోపాల్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావాలి



## కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ ప్రతినిధి నవంబర్14 (జనం సాక్షి) : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నిర్వహించే పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జులైవాడ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం, పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం బాగున్నాయని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ శాతం తక్కువగా ఏ కారణం చేత ఉందని ఎంఈఓ ను అడిగి తెలుసుకున్నానని పేర్కొన్నారు. ప్రతిరోజు తమ పిల్లలతో తల్లిదండ్రులు 15 నిమిషాలు మాట్లాడాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మధ్య ఏర్పడిన అంతరాన్ని తల్లిదండ్రులే దూరం చేయాలన్నారు. పేరెంట్స్ పాత్రను ఎవరు పూడ్చ లేరని అన్నారు. అనంతరం ఒకటో తరగతిని సందర్శించి విద్యార్థులకు ఏ మాధ్యమంలో బోధిస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఎంఈఓ నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కారు తోనే అభివృద్ధి సాధ్యం



**తొర్రూరు నవంబర్ 14 (జనం సాక్షి) :** బీహార్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో. స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ బీహార్ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కారు తోనే అభివృద్ధి సాద్యం అని నమ్మి ప్రధాని నరేంద్ర మోడీ మరియు నితీష్ కుమార్ గారల అభివృద్ధి మంత్రానికి బీహార్ ప్రజలు పట్టం కట్టారు అని, కనీవినీ ఎరుగని రీతిలో 202స్థానాలు గెలిచి ఎన్డీయే కూటమి చరిత్ర సృష్టించిందని తెలిపారు. బీహార్ లో వోట్ ఛోరీ అంటూ అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రాహుల్ గాంధీ కి బీహార్ ప్రజలు దిమ్మతిరిగే తీర్పు ఇచ్చి కేవలం 4సీట్లకే పరిమితం చేసి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. బీహార్ లో ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున ఎన్డీయే కూటమి కి మద్దతుగా నిలిచారు అని వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని వికసిత భారత్ స్ఫూర్తితో వికసిత భీహార్ కోసం ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఎన్డీయే కూటమి పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్, తూర్పాటి సాయి ముకేష్, గంధం రాజు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, కొండా యాకన్న, బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్, మండల పదాదికారులు జలగం రవి, గుండా సురేష్, గట్ల భరత్, తాటి జగదీష్, ధరావత్ తేజస్, శోభారాణి, సర్వి వెంకటేష్, సిహెచ్.శ్రీనివాస్, నర్కుటి శివ గణేష్, తూర్పాటి మోహీత్, రాజ్ కుమార్, బొల్లు ప్రవీణ్, మక్తాల రమేష్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# మేదాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

# ఘనంగా బాలల దినోత్సవం



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 ( జనం సాక్షి ) :** భారత దేశ తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘన్ పూర్, చిల్పూర్ మండలాల్లోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్వాడి సెంటర్లలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పలు పాఠశాలలలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, స్వయం పరిపాలన దినోత్సవం ని . ఆయా కార్యక్రమాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులుఅందజేశారు. మండలంలోని తాటికొండ మేదాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అభినందన లు అందుకున్నారు. కీర్తన, రిత్విక్, శరణ్య, రోహిత్, ప్రవళిక, నిశాంత్ ఉపాధ్యాయులు గా చక్కగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉబ్బని మల్లేశం, ఉపాధ్యాయులు దివ్య, నాజియా వాజీద తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తాటి కొండ అంగన్వాడి సెంటర్ లలో ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ, ధనలక్ష్మి,సులోచన, అరుణా దేవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలనీ విసికి వినతి



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 14 (జనం సాక్షి) :** నవంబర్ 18 నుంచి నిర్వహించే 1,3,5 వ, డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ కేయూ రిసర్చ్ స్కాలర్స్ నాయకులు పరిపాలన భవనంలోని విసి ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి .తిరుపతి మాట్లాడారు. కేయూ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఇంకా సిలబస్ పూర్తి కాలేదని, సిలబస్ పూర్తికాక ముందే పరీక్షలు నిర్వహిస్తే ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయితారని దాంతో ఉత్తీర్ణత శాతం పడిపోతుందని, సెలబస్ పూర్తిగా అయితేనే డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని, అప్పటివరకు కొన్ని రోజులు పరీక్షలు వాయిదా వేయాలని, ఇప్పటికే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల కోసం బంద్ నిర్వహించడం, వర్షాలతో తరగతులు జరగకపోవడం తో సిలబస్ పూర్తి కాలేదని, పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ అవడం కోసం కొంతకాలం డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వెయ్యాలని డిమాండ్ చేశారు .

వీసిని కలిసిన వారిలో కేయూ రీసర్చ్ స్కాలర్స్ నేతలు బోస్కో నాగరాజ్, ఏ.సూర్య కిరణ్, విద్యార్థి సంఘ నేతలు రోనాల్డ్, బి.శేఖర్ లు పాల్గొన్నారు.

# సియస్ఐ బి జె యం ఉన్నత పాఠశాలలో

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**శాయంపేట, నవంబర్ 14 (జనం సాక్షి)** శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలోని సి యస్ ఐబిజెయం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చడం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చెరియన్ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ అభివృద్ధికి పునాదులు అని అందరు మీ హక్కుగా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరును మరియు చదువు నేర్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరును తేవాలని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించడం జరిగిందని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించడం మరియు పిల్లలందరికీ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు నాయక్, రాజన్న, జెస్విన్, బిజయ్, ప్రవళిక, శైలజ, మౌన్యా, శృతి, ఉమ, లిబి, లింగు నాయక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బాలల దినోత్సవ సంబరాలు



**బెల్లంపల్లి, నవంబర్ 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎంఈఓ జాడి పోచయ్య మాట్లాడుతూ నేటి బాలలే – రేపటి పౌరులు అని, విద్యార్థులు నూతన ఆవిష్కరణలను వివిధ రంగాలలో తీసుకు వచ్చే విధంగా ఆలోచించాలని అన్నారు. భావి భారత పౌరులుగా, ఉత్తములుగా ఉండాలని కోరారు. అనంతరం పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నెహ్రూ అవలంభించిన విధానాల వల్లే మన దేశం బాగా అభివృద్ధి చెందిందని, ప్రతి ఒక్క విద్యార్థి నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని వారిమొక్క భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేర్చి, దేశ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో కనువిందు చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం రాజ రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**సారంగాపూర్, నవంబర్14 (జనంసాక్షి):** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామంలోని నేతాజీ పబ్లిక్ స్కూల్ లో గురువారం జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ ఇతర విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుని విలువలను అర్థం చేసుకొని భవిష్యత్తులో" ఉపాధ్యాయ వృత్తి పట్ల ప్రభావితం అయ్యేవిదంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రేగుంట గంగాధర్, ఉపా ధ్యాయులు ప్రకాష్, కృపారాణి, మంగమ్మ, పూజా, వనిత, సుమలత, సుమ ప్రియ,సంధ్య పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని నెహ్రూ జయంతి



**ఖానాపూర్ నవంబర్ 14 (జనంసాక్షి):** భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నెహ్రూ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ లతోపాటు నాయకులు షాకత్ పాషా, సత్యనారాయణ, గంగ నరసయ్య, జహీర్, శ్రీనివాస్, శంకర్, జూని, సార్ల నరసయ్య, పాల్గొన్నారు.

## అభ్యాస స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 14 (జనంసాక్షి):** భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి అయిన జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్థానిక గణేష్ నగర్ లోని అభ్యాస స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ శ్రీ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ తమ చేతుల మీదుగా ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి సమయానికి కొలమానం కాలం గడిచిపోవడం కాదు కానీ ఆ కాలంలో మనం ఏం చేశాం ఎలా ఉన్నాం ఏం సాధించాం అన్నది ముఖ్యం అని అన్నారు. పిల్లలు సమాజానికి పునాదులు దేశ భవిష్యత్ అంతా చిన్నారులైన మీ మీదనే ఆధార పడి ఉందని అన్నారు. ఉపాధ్యాయులైన పిల్లలను ఉద్దేశించి దేశ భవిష్యత్ ను ప్రపంచ రూపు రేఖలు తీర్చి దిద్దే విషయం లో ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే సాధ్యం అని అన్నారు. ప్రిన్సిపాల్ మండల శిరీష మాట్లాడుతూ చీకటి నుండి వెలుగును ప్రసాదించే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని చెప్పారు నేటి బాలలే రేపటి పౌరులు అని చిన్నప్పటి నుండే కష్టం తో కాకుండా ఇష్టం తో చదివి ఉన్నత స్థాయిలో అభ్యాస పిల్లలు ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో డీ ఈ వో గా కరీం డైరెక్టర్ గా సైఫ్ ప్రిన్సిపాల్ గా హిబహా ఇర ఇంచార్జులుగా రిషిత సహస్ర సాయి యశ్వంత్ పిఈటీలుగా యశ్వంత్ సమీర్ నటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేహమత్ మేడం ఇంచార్జీ కోల రాము రజిని భారతి ప్రియాంక సుమయా పాల్గొన్నారు యాంకర్స్ గా ఇబహా ఇరా న్ ఆదిత్రి అక్షర వ్యవహరించారు అనంతరం ఉపాధ్యాయ విద్యార్థులకు బహుమతులు అందించారు చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అబ్బుర పరిచాయి.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**బెల్లంపల్లి, నవంబర్ 14, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల ంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం నెహ్రూ జయంతి, పిల్లల దినోత్సవం సందర్భంగా స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయుల వేశాధారణ వేసి తోటి విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పించారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు బోధన చేయడం చూడ ముచ్చటగా అనిపించింది. విద్యార్థుల ప్రతిభ పాటవాల్ని పరీక్షించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమాల్లో అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోహార్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**ములుగు/వెంకటాపూర్,నవంబర్14(జనంసాక్షి):** భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న చాచా నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటారు. భారత దేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను బాలురు అంత కలిసి ఘనంగా జరుపుకుంటారు. నెహ్రు పిల్లలను ఎంతోగానో ప్రేమించేవారు. అందుకే అయిన పుట్టినరోజునే చాచా నెహ్రూ జ్ఞాపకార్థంగా బాలల దినోత్సవం గా ప్రకటించారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జహీద్ రేష్మ తన మాటల్లో తెలియజేశారు. శుక్రవారం రోజున బాలల దినోత్సవం మా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం గా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులలో నేడు హెచ్ఎమ్ గా హేమంత్ తేజ, కరస్పాండెంట్ ఆమెర అహ్మది,ఎమ్ఈఓ గా వినీష్,పిఈటీ గా శ్రేయన్ హర్ష ఇతరులు వేరే బాధ్యతలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, అపర్ణ,దివ్య, లలిత,మధుకర్, సుధాకర్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నెహ్రూ జయంతి



**పరకాల, నవంబర్ 14 (జనంసాక్షి):** భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజున పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆధునిక భారత దేశ నిర్మాణానికి నెహ్రూ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరకా ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవ రెడ్డి, బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్, బుర్ర రాజమౌళి, బొమ్మ కంటి చంద్రమౌళి, మచ్చ సుమన్, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## నష్టపోయిన వరి పత్తి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి



**బచ్చన్నపేట నవంబర్ 14 (జనంసాక్షి):** తమెంతా తుఫాను ప్రభావంతో నష్టపోయిన వరి. ప్రత్తి. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కు రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ భయంకరమైన వర్షాలు గాలులు సంభవించి రైతులు పండించిన పంట తీవ్రంగా దెబ్బతిన్నాయని వరి. ప్రత్తి.మొక్కజొన్న పంటలు పూర్తిగా నీట మునగడం నేలరాళడం జరిగిందన్నారు. దీనికి తోడు ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసి ముద్దయిందన్నారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులను ఆదుకోవాలని పంట నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది కనుక అంచనా వేసి ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలన్నారు. వరి పంటకు ఎకరాకు 40,000 చొప్పున పత్తి పంటకు 60 వేల రూపాయల చొప్పున మొక్కజొన్న పంటకు 30000 రూపాయలు చొప్పున రైతులకు తక్షణ సహాయం అందించాలని తీమశాతం అనే తేడా లేకుండా ప్రభుత్వం నేరుగా వరి పత్తి మొక్కజొన్న పంటలను కొనుగోలు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి 500 బోనస్ పత్తికి 475 బోనస్ ఇవ్వాలన్నారు కేంద్ర ప్రభుత్వం పత్తి అమ్మకం పైన ఆంక్షలు విధించడం దుర్మార్గమన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ఎడబోయిన రవీందర్ రెడ్డి. ఉపాధ్యక్షులు మినలాపురం ఎల్లయ్య. ఉప్పల గాలయ్య. బోదాసు సుధాకర్.సీనియర్ నాయకులు రావుల రవీందర్ రెడ్డి. బోడబట్ల బాలరాజు. రామగల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి సుజైకి సన్మానం



**పరకాల, నవంబర్ 14 (జనంసాక్షి):** పరకాల పట్టణానికి చెందిన మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య కుమారుడు సుజయ్ నాంపల్లి ఏడవ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం రోజున నాంపల్లి కోర్టులో ఆయనను పలువురు సన్మానిం చారు. పరకాల పట్టణానికి చెందిన మెరుగు శ్రీశైలం గౌడ్, ఒంటేరు శ్రావణ్ కుమార్, బొచ్చు శ్రీధర్, గడ్డం శివకుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**మరిపెడ నవంబర్ 14 (జనంసాక్షి):** నేటి బాలలే రేపటి పౌరులుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.మన దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి ఎక్కువ కాలం ప్రధానిగా సేవలు అందించారని అన్నారు.బ్రిటిష్ పాలనలో చతికిలపడ్డ దేశాన్ని తనదైన దార్శనికత, ముందుచూపుతో పురోగతి దిశగా నడిపించారని 1889 నవంబర్ 14న పుట్టిన నెహ్రూకు పిల్లల న్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ అని అన్నారు.అందుకే భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. నెహ్రు ఎక్కడికెళ్లినా.. పిల్లలను వెతికి మరీ ఆప్యా యంగా పలకరించేవారు. వారికి కానుకలను ఇచ్చి ఉత్సాహపరిచేవారు. ప్రధాని కాకముందు స్వతంత్ర పోరాటంలో భాగంగా ఆయన పలుమార్లు జైలు జీవితం అనుభవించారు. పిల్లలంటే ఎంతో ఇష్టమైన నెహ్రూకు తన కుమార్తె ఇందిర అంటే ఎనలేని అభిమానం. అందుకే ఆయన జైలు గోడల మధ్య నుంచి ఆమెకు అనేక ఉత్తరాలు రాసేవారు.స్వతహాగా రచయిత అయి న నెహ్రు తన కుమార్తెకు రాసిన ఉత్తరాల్లో బోలెడు మంచి సంగతులు చెప్పే వారు. పిల్లలు ఎలా ఉండాలి? ఎలాంటి విషయాలు నేర్చుకోవాలి? సమాజంలో మంచి, చెడులను ఎలా గ్రహించాలి? సమస్యలను ఎలా అధిగమించాలి తదితర అంశాలను కూలంకషంగా వివరించేవారు.నెహ్రూ నింపిన ఉత్సాహం, ధైర్యంతోనే ఇందిర 'ఉక్కు మహిళ'గా రూపొందారని, ప్రధానిగా సాహ సోపేతమైన నిర్ణయాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపారు. తన కుమార్తె ఇందిరకు



నెహ్రు రాసిన ఉత్తరాలు నేటి తరానికి పాఠాలయ్యాయి. ఆయన చెప్పిన ఆ మంచి మాటలు మనం ఎప్పటికీ ఆచరిం చదగినవే అని అన్నారు. పిల్లలకు కూడా పండిట్ నెహ్రూ అంటే వల్లమానిన ప్రేమ. ఆయణ్ని ముద్దుగా 'చాచా నెహ్రూ', 'చాచాజీ' అని పిలుచుకుంటారు. 1964లో నె హ్రూ మరణించిన తర్వాత ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని అందుకే నాటి నుంచి నవంబర్ 14 ను బాలలే దినోత్సవంగా జరుపుకొంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వ రరావు, ఆదిలక్ష్మి,సారిక విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై పోలీసుల తీరు సరికాదు

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి



**నిర్మల్ బ్యూరో, నవంబర్13, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో ఫోక్సో నిందితుడిని సరెండర్ చేసే నేపథ్యంలో పోలీసులు న్యాయవాదులపై చేసిన దాడి సరికాదంటూ.. నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ మల్లారెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ.ఫోక్సో చట్టంలో నిందితుడిగా ఉన్న ఓ వ్యక్తిని 50 రోజుల పాటు పట్టుకోలేని, పోలీసులు న్యాయవాది సమక్షంలో లొంగుబాటుకు సిద్ధమైతే న్యాయవాదిపై స్థానిక పోలీసులు దురుసుగా ప్రవర్తించారన్నారు. చట్టాలను అనుసరించవలసిన పోలీసులే రోడ్డుపై అందరూ చూస్తుండగా.. న్యాయవాదీ, ఆయన కారుపై దాడి చేశారన్నారు. పోలీసులు అంటే మాకు గౌరవమని, వారు లీగల్ గా నిందితున్ని అరెస్టు చేసుకోవాలన్నారు. కాని న్యాయవాదిపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. అంతేకాకుండా న్యాయవాది కారును తీసుకెళ్లారని చెప్పారు. దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. ఈ ఘటనను ఖమ్మం న్యాయవాదుల సంఘం వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు రాజశేఖర్, నరేందర్, రామచంద్ర రెడ్డి, నర్సారెడ్డి, అసిఫ్, ఖాజా, మధుకర్, గంగాధర్, సాయి, దిలీప్ రెడ్డి, రత్నం, అనిల్ , పాల్గొన్నారు.

## మాలమహానాడు అధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ



**పాలకుర్తి, నవంబర్ 14(జనంసాక్షి):** పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ తో ఈ నెల 26న హలో మాల- చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని అంబ్కేర్ సెంటర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఎనమాల రాకేష్ తో కలిసి మాల మహానాడు జనగాం జిల్లా ఇంచార్జి బుట్టి సత్యనారాయణ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా మతోన్మాధ శక్తులు తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. సనాతనం పేరుతో రాజ్యాంగాన్ని మార్పుతో తూట్లు పొడిచేందుకు మతోన్మాద శక్తులు దాడులకు పూనుకుంటు న్నాయని విమర్శించారు. దళితులపై దాడులు అరికట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ స్థానాల్లో. రాజ్య సభలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని దేశంలో అన్ని ప్రాంతీయ భాషల్లోని పాఠ్యం శాల్లో పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీన్, శ్రీనివాస్, బూర్గల సోమయ్య, దేవదానం, సోమేశ్, కృష్ణయ్య, యాదగిరి, బిక్షపతి, గిరి. రవి. యాకన్న, వీరస్వామి, బిక్కు, ముఖేష్ ఉన్నారు.

## సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక



**ఏటూరునాగారం,నవంబర్ 14 (జనంసాక్షి):** సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవ స్థకు వెన్నెముక లాంటివని సీఈఓ జగన్నాధ రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏటూరునాగారం ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 14 నుండి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిం చిన ట్లు తెలిపారు. సహకార భావనను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పి, రైతులు, మహిళలు, యువత, గ్రామీణాభివృద్ధి రంగాల్లో సహకార సంస్థల పాత్రను మరింత బలోపేతం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. రైతుల ఉత్పత్తిదారు లందరూ కలిసి ముందడుగు వేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఏటూరు నాగారం పిఎసిఎస్ ఈ దిశగా ఎన్నో నూతన కార్యక్రమాలను చేపడుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది అజ్మద్ పాష, పర్వీన్ పాల్గొన్నారు.

## పెరుగుతున్న చలి జాగ్రత్తలు తప్పనిసరి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్




**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 14 (జనంసాక్షి):** జిల్లాలో చలితీ వ్రత రోజు రోజుకూ పెరుగుతూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రథోడ్ తెలిపారు. రాత్రివేళల్లో పొగమంచు, చల్లగాలులు ఎక్కువగా వీయడంతో రాబోయే రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. చలి సమయంలో జలుబు, దగ్గు, జ్వరం, శ్వాసకోశ సమస్యలు ఎక్కువగా ప్రబలుతాయని, ప్రత్యేకంగా వృద్ధులు, చిన్నారులు ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చలి కారణంగా దగ్గు, ముక్కు కారడం, గొంతు నొప్పి, దద్దుర్లు, తుమ్ములు వంటి లక్షణాలు కనిపించవచ్చని, చిన్నారుల్లో నిమోనియా వచ్చే ప్రమాదం కూడా ఉన్నట్లు చెప్పారు. రోగనిరోధక శక్తి తగ్గే అవకాశం ఉన్నందున ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్నారులకు స్వెటర్లు, టోపీలు, సాక్సులు, గ్లౌస్ వేయాలని, ఉదయం పూట ఎండలో ఉంచాలని, చిన్న పిల్లలను రాత్రివేళల్లో బయటకు తీసుకెళ్లవద్దని సూచించారు. ఇంట్లో చల్లగాలి రాకుండా కిటికీలు, తలుపులు మూసివేయాలని, ఏసీలు-కూలర్లు వాడకూడదని తెలిపారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, కూల్‌డ్రింక్స్‌కి దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలకు అవసరమైన టీకాలు పూర్తిగా వేయించుకోవాలని కూడా డాక్టర్ రవి రథోడ్ తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సందర్భంగా సంబరాలు

### ఎమ్మెల్యేకు స్వీట్ తినిపించిన కొలిపాక సతీష్

**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఈ విజయం నేపథ్యంలో స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంతో బాణాసంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్, ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి స్వీట్ తినిపిస్తూ ఆనందా న్ని పంచుకున్నారు. జూబ్లీహిల్స్‌లో సాధించిన ఈ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్ని కల్లో కూడా కాంగ్రెస్ పార్టీదే విజయం అన్నారు. ఈ కార్యాక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## బిట్స్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి, నవంబర్ 14 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణం లోనీ బాలాజి ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి సీఐ నరేష్ విచ్చేసి మాట్లాడుతూ. నేటి బాలలే రేపు దేశానికి భవిష్యత్తు, వారి కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి మాట్లాడుతూ. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను గుర్చి పాఠ శాలలో వివరించారు. పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం. వేడుకలో పాఠశాలచైర్మన్ .రాజేంద్రప్రసాద్ రెడ్డి , ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆనందాన్ని ఉత్సాహాన్ని నింపింది. ఈ పిల్లల దినోత్సవ వేడుకలు పిల్లలకు మరపురాని అనుభూతి అందించలచాయి.

## స్థానిక సంస్థ ఎన్నికలకు నాంది జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపు

### ఆత్మకూర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూర్, నవంబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ంలో జరగబోయే స్థానిక ఎన్నికలు గెలిపే నాందిగా ఈరోజు గెలుపొందిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిదర్శనమని ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మూడు రంగుల జెండా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమ వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసమే కృషి చేస్తుందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల జూబ్లీహిల్స్ గెలుపు ఒక రిఫండము లాంటిది. స్థానిక సంస్థ ఎన్నికలలో సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అన్నిటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక చేయుత



**పరకాల, నవంబర్ 14 (జనం సాక్షి):**పరకాల పట్టణానికి చెందిన జర్నలిస్టు సూదమల్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో, జర్నలిస్టు మిత్రులు ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టి యు డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా చేసుకొన్న జర్నలిస్టులకు వృత్తిపరంగా గాని, ప్రభుత్వ పరంగా గాని ఎలాంటి ఆర్థిక భరోసా లభించడం లేదన్నారు. జర్నలిస్టు సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే జర్నలిస్టులు దుర్భర జీవితాలనుఅనుభవిస్తున్నారని అన్నారు. శ్రీనివాస్ లాంటి అనేక మంది జర్నలిస్టు కుటుంబాలు వారి అనంతరం ఆర్థిక భరోసాలభించకపోవడంతో పేదరికంలో మగ్గుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు సంక్షేమం కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టివి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, టిడబ్ల్యూజే అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడెల్లి నాగేంద్ర, డివిజన్ కార్యదర్శి కోకిల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లూరి చందు, ఉపాధ్యక్షులు ఏకు సహాయ కార్యదర్శి దశివకుమార్,జి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయండి




**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 14(జనం సాక్షి):**మహబూబాబాద్ జిల్లా రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే రిటైర్డ్ ఎంప్లాయిస్ కు రావాల్సిన బకాయిల నిమిత్తం నిర్వహించే మహాధర్నాను 2024 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రేవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంకా బద్రినారాయణ, గుగులోత్ కిషన్నాయక్, సోమా గోవర్ధన్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు రావలసిన పదవి విరమణ చెందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు డబ్బులను వెంటనే చెల్లించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ సారథ్యంలో నిర్వహించబడుతుంది కాబట్టి పెన్షనర్స్ అందరూ మన హక్కుల సాధన కొరకు ఈ మహా ధర్నాలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మేము పనిచేస్తున్న కాలంలో ప్రతి నెల దాచుకున్నటువంటి డబ్బుల్ని ప్రధానంగా జిపిఎఫ్, జిఐఎస్, లీవ్ ఏ న్కాష్మెంట్, గ్రాటివిటీ, కమిటేషన్ తదితర బకాయిల సాధన కొరకు మహాధర్నాల పాల్గొని విజయవంతము చేయవలసిందిగా కోరుచున్నమన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, యోగేశ్వర రావు, విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,మహేందర్, మురళీధర బిక్షం తదితర పెన్షనర్స్ పాల్గొన్ననారు.

## చదలవాడ ముకుందరావు అశ్రునివాళి అర్పించిన ప్రముఖులు



**నర్సంపేట నవంబర్ 14 ( జనం సాక్షి)** నిస్వార్థ జీవి,ప్రజలకు మంచి చేసిన మహనీయుడు, శ్రమ జీవన విధానం తెలిసిన ఓ గొప్ప వ్యక్తి. శ్రామికుల భవిష్యత్తుకై పాటు పడిన శ్రామికుడు. పేదవారికి తన దాతృత్వాన్ని చాటిన గొప్పదాత అయిన చదలవాడ ముకుందరావు మరణించడం చాలా బాధాకరమని నర్సంపేట పుర ప్రముఖులు, విద్యావేత్తలు కీర్తిశేషులు శ్రీ ముకుంద రావు కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన స్మృతి స్మారక సభ (పెద్దకర్మ) నిర్వహణలో. గీతాంజలి స్కూల్ చైర్మన్ సుబ్బారావు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగం మీద మక్కువతో ఆయన విద్యార్థుల అభివృద్ధికై కృషిచేసిన గొప్ప వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమని తెలిపారు .అనంతరం (గీతాంజలి విద్యా సంస్థ ప్రాంగణం) ఆయన స్వస్థంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యావేత్తలు, నగర ప్రముఖులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు అంజలి ఘటించారు.

## మరిపెడ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మరిపెడ నవంబర్ 14(జనంసాక్షి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో యాక్టింగ్ హెడ్మాస్టర్ మరియు సభాధ్యక్షులు బి. సంజన ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెగ్యులర్ ప్రధానోపాధ్యాయులు ఈ. అనంతరావు, మరొక అతిథిగా సీనియర్ టీచర్ అండ్ స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్ లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించారు. వారు పోషించిన ఆయా పాత్రలలో ఉన్నటువంటి కష్టసుఖాలని తెలియజేశారు. ప్రతిరోజు బోధన చేసే ఉపాధ్యాయులు ఎంత కష్టపడి, ప్రిపేర్ అయ్యి, బోధిస్తున్నారో వారికి అర్థమైనట్లు చెప్పారు. యాక్టింగ్ అధికారులు... కలెక్టర్ గా వెన్నెల బాయ్, ఆర్జేడి గా ఆఫ్రీన్, డీఈవో గా స్వాతి, ఎంఈఓ గా మనీషా, వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధనేతన సిబ్బంది పాల్గొన్నారు. . ఈ యొక్క స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠాలు బోధించి విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** బలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్ పి ఎస్ హెచ్ సరస్వతి నగర్, మహిత స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా బాలికల ఉన్నత పాఠశాల సరస్వతి నగర్ వేదికగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వెంకటస్వామి గారు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వము మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా పిల్లలకు ఉన్నటువంటి వ్యవస్థల గురించి వివరించారు అలాగే పిల్లలు బాల కార్మికత, బాల్యవివాహము, మానసిక శారీరక వేధింపులు మరియు వివక్షత భార్య పడకుండా చూడవలసిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు, పిల్లలపైన ఎక్కడైనా హింస వేధింపులు లాంటివి జరిగినప్పుడు, బాలల హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 నంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ సందర్భంగాజిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు ఇంట్లో గాని ఇంటి పరిసరాల్లో గాని పాఠశాలలో గాని పాఠశాల పరిసరాల్లో గాని పాఠశాల నుండి ఇంటికి వెళ్లే మార్గంలో గాని ఎక్కడైనా ఏ రకమైన ఇబ్బందులు వేధింపులు, సమస్యలు ఎదుర్కొన్న గాని వాటిని తల్లిదండ్రులు టీచర్లతో పాటు అత్యవసర సహాయం కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 అలాగే 100 నంబరుకు కాల్ చేసి సమాచారం ఇవ్వడం వలన ఆ సమస్య నుండి కాపాడుకోగలమని కనుక పిల్లలందరూ పిల్లలకు సంబంధించి అందుబాటులో ఉన్న వ్యవస్థలన్నిటి గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.కార్యక్రమంలో బాలల సంరక్షణ సమితి చైర్ పర్సన్ వెంకటస్వామి గారు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ గారు, మహితా స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ రావు గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆదర్శ్, సుజాత పాల్గొన్నారు.

## ముల్కనూరు అంగన్వాడీలో బాలల దినోత్సవం



**భీమదేవరపల్లి నవంబర్ (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోనిముల్కనూర్ గ్రామంలోని అంగన్వాడీ ఆరో పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, ఆటపాటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.చిన్నారులతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూపతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**ఖానాపూర్ నవంబర్ 14 (జనం సాక్షి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద బాన సంచాలు పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్ లతోపటు నాయకులు జహీర్, నేత శ్యామ్, సలీం ఖాన్, షౌకత్ పాషా, జన్నారపు శంకర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్,హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 4 వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**గూడూరు,నవంబర్14(జనంసాక్షి):**తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఈనెల 18న,సంగారెడ్డి జిల్లాలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని డాక్టర్అ రాజ్లా కుమార్,మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ మానుకోట జిల్లా అధ్యక్షులు పల్లకొండ రవీందర్ తెలిపారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించినారు. అనంతరం వారు మాట్లాడుతూ నవంబర్ 18న జరిగే మహాసభలకు గూడూరు మండలంలోని మెడికల్ మరియు హెల్త్ ఎంప్లాయిస్ ఉద్యోగులందరు పెద్ద ఎత్తున తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాసాల శ్రీనివాస్,హెల్త్ ఇన్సిపెక్టర్ మేరమ్మ,నర్సింగ్ ఆఫీసర్స్ కల్పన,కళ్యాణి, పార్మసిస్ట్ శ్రీను, ల్యాబ్ టెక్నీషన్ తిరుపతి,ఎక్రే టెక్నీషన్ జ్యోతి, ఈసిజి టెక్నీషన్ శేఖర్, పేషెంట్ కేర్ లోకేష్,స్టాప్ ఇందుమతి, శైలజ,శోభా, మల్లమ్మ, రంగమ్మ,సాంబయ్య,తదితరులు పాల్గొన్నారు.



# గీతాంజలి డిజి స్కూల్లో అట్టహాసంగా ఇంటర్ హౌస్ స్పోర్ట్స్ మీట్



**నర్సంపేట నవంబర్ 14. (జనం సాక్షి)** గీతాంజలి డిజి స్కూల్ ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్ హౌస్ స్పోర్ట్స్ గేమ్స్ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.8 వ తేదీన మినీ స్టేడియం నర్సంపేటలో జరిగాయి. దీనిలో భాగంగా 14 తేదీ శుక్రవారం రోజున జరిగిన ఈ ఆటల పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వీటిని విజయవంతం చేయడం జరిగింది .విద్యార్థుల శారీరక మానసిక దృఢత్వానికి , విద్యార్థుల మధ్య స్నేహభావం పెంపొందడానికి అదేవిధంగా విద్యార్థులలో మానసిక ఒత్తిడిని దూరం చేయడానికి ఆటల పోటీలు ఎంతో ఉపయోగపడతాయి. అదేవిధంగా విద్యార్థులలో దాగివున్న ప్రతిభను బయటకు తీయడానికి, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవటానికి ఈ గేమ్స్ ఎంతో ఉపయోగపడతాయని అని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు. తెలియజేశారు. విద్యార్థులు క్రికెట్, కబడ్డీ,వాలీబాల్,ఖోఖో, రన్నింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలోఆటలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ముధోల్ పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం



**ముధోల్, నవంబర్ 14 (జనం సాక్షి)**నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోనీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ అక్షర పాఠశాల డైరెక్టర్ సుభాష్, రవీంద్ర పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్, లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ నజీబ్ ఖాన్ లు ముందుగా నెహ్రూజీ చిత్రపటానికి పూలమాలవేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటు న్నాము అనే విషయంపై స్పష్టంగా విద్యార్థులను తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని అందుకే రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి చేరుకుని దేశానికి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నేటి బాలలు రేపటి భావి భారత పౌరులుగా తయారవ్వాలని విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు వివరించారు. సమాజంలో చెడుకు పిల్లలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్‌కు విద్యార్థులను దూరంగా ఉంచాలని తెలియజేశారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులను బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించినప్పుడే విలువ



శ్రీరాంపూర్(జనంసాక్షి): ప్రపంచంలో ఏ దేశం లోనైనా,పరిశ్రమలోనైనా నాణ్యతా ప్రమాణాలు పాటించినప్పుడే వాటికి విలువ ఉంటుందని ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్ అన్నారు.బొగ్గు నాణ్యతా వారోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిపై ఉద్యోగులందరిచే బొగ్గు నాణ్యతా ప్రమాణము చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాణ్యత పైన అవగాహన కలిగి ఉండాలని,నాణ్యమైన బొగ్గును వెలికితీసి వినియోగదారులను సంతృప్తి పరచి వారితో సత్సంభంధాలు కొనసాగించడం వలన పారిశ్రామిక సంభంధాలు మెరుగుపడి సంస్థ పురోభివృద్ధి సాధిస్తుందని,తద్వారా ఉద్యోగుల భవిష్యత్తు మెరుగుపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమములో ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వర్లు,ఏరియా క్వాలిటీ ఇంచార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి,కాలరీ మేనేజరు ఐ.శ్రీనివాస్,గుర్తింపు సంఘం నాయకులు బాజీసైదా,అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఏసీబీ సోదాలు
## డాక్యుమెంట్ రైడర్స్ కార్యాలయాల మూసివేత



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 14 (జనం సాక్షి)**మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయ తలుపులు మూసి ఏసీబీ అధికారులు తనిఖీలు చేయడంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వినియోగదారులకు కొంతసేపటి దాకా ఏమవుతుందో ఎవరికీ అర్థం కాలేదు. ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలోకి వెళ్లగానే కార్యాలయం సెట్టర్ మూసి డాక్యుమెంట్ తనిఖీలు చేయడం ప్రారంభించారు .ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీలు చేస్తుండగానే కార్యాలయం ముందున్న డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయాలకు తాళాలు వేసుకొని బయటికి వెళ్లిపోయారు. గంట పాటు తనిఖీలు కొనసాగించారు .ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ మధు మాట్లాడుతూ ... ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయం తనిఖీలు చేయడం జరిగిందని పేర్కొన్నారు . మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ లేకుండా ఇతరత్రా అనుమతి పత్రాలు లేకుండానే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చేస్తున్నారా ?లేఅవుటు లేని వెంచర్లలో ప్లాట్స్ రిజిస్ట్రేషన్ అవుతున్నాయా కోణంలో సబ్ రిజిస్టార్ కార్యాలయం తనిఖీలకు వచ్చినట్లు పేర్కొన్నారు .అన్ని డాక్యుమెంట్ పరిశీలించి తనిఖీలు చేసినప్పటికీ ఎక్కడ ఏమి అవకతవకలు గుర్తించలేదని పేర్కొన్నారు . సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఏసీబీ తనిఖీలు జరుగుతుంటే కార్యాలయం ముందున్న డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయాలు మూసి వేయడం కోసం మెరుపు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**మల్హర్,నవంబర్14(జనంసాక్షి)** ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో అప్పాల ఐలయ్య అనే రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని రుద్రారం గ్రామంలో శుక్రవారం రోజున చోటు చేసుకుంది.కుటుంబ సభ్యుల కథనం మేరకు అప్పల ఐలయ్య ఉదయం 6 గంటలకే తన పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి జంపర్ వేయ బోయి ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ తీగ తగలడం తో కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడు వ్యవసాయం తోపాటు హమాలి పని చేస్తాడని తెలిపారు.విద్యుత్ అధికారులు ఆర్థికంగా మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు వేడుకొన్నారు. సంఘటన స్థలం వద్దకు కొయ్యూర్ పోలీసులు చేరుకొని పూర్తి వివరాలను సేకరిస్తున్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**నస్పూర్(జనంసాక్షి):** సిసీసీ సింగరేణి పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏరియా సింగరేణి జిఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలు,వ్యాసరచన,ఉపన్యాస వివిధ పోటిల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి జీఎం మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు,తల్లితండ్రులకు పేరు తీసుకురావాలని,10వ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. వేడుకలలో ఫ్యాన్సీ డ్రెస్,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్, డి.వై.పీఎం రాజేష్,పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం
## సంబరాలు చేసుకున్న నాయకులు



**రామకృష్ణాపూర్, నవంబర్ 14(జనంసాక్షి):** శుక్రవారం వెలువడిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడు పర్యాయాలుగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇంచార్జీ మంత్రిగా ఉన్న గడ్డం వివేక్ వెంకటస్వామి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిరంకుశ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో తీవ్రమైన కృషి చేశారని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, సురేష్, ప్రేమ్ సాగర్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన



**నెరడిగొండ నవంబర్14(జనంసాక్షి):**మహిళా శిశు సంక్షేమ వికలాంగులశాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున మండలంలోని వాంకిడి జడ్పీఎస్ ఎస్ లో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన జరిగే అనార్ధాల గురించి అవగాహన కల్పిస్తూ కిశోర బాలికల గ్రూప్ తయారుచేసి పోక్సో చట్టం బాల్య వివాహాల చట్టం అంశాలపై వివరాలు తెలియచేసారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్ రవికాంత్ లు మాట్లాడుతూ బాలల హక్కుల పై చైల్డ్ హెల్ప్ లైన్1098 పై అవగాహన కల్పించడం జరిగింది పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగిన ఈ టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేయాల్సిందిగా తెలిపారు.ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ పేరెంట్స్ విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 14 (జనంసాక్షి) :** హనుమకొండ అలంకార్ జంక్షన్ సమీపంలోని విజయ పాల డెయిరీని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డెయిరీ లో ఉన్న మిషనరీ, కోల్డ్ స్టోరేజ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీలో ప్రస్తుతం ఉన్న మిషనరీ పనితీరు, పాలు, పాల ఉత్పత్తుల గురించి విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం 15 వేల లీటర్ల కెపాసిటీతో డెయిరీ నడుస్తుందని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పాల సేకరణ చేపడుతున్నామని, పదివేల లీటర్ల విజయ డెయిరీ పాలను మార్కెట్లో విక్రయిస్తున్నామని, 7500 లీటర్ల పాలను ప్రభుత్వ హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. పెరుగు, పాల నాణ్యతకు సంబంధించిన తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డెయిరీ ప్లాంట్ లో ఆధునిక టెక్నాలజీ తో నడిచే మిషనరీ కోసం నిధులు కేటాయించాలని డిడి శ్రవణ్ కుమార్ కలెక్టర్ ను కోరారు. డెయిరీ అభివృద్ధికి, నూతన మిషనరీ ఏర్పాటుకు విడతల వారీగా నిధులను కేటాయించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భం గా డెయిరీ అధికారులు పాల్గొన్నారు.

### జూబ్లీహిల్స్ ఘనవిజయం

# కాంగ్రెస్ నాయకులు సంబరాలు



**ఏటూరునాగారం,నవంబర్ 14(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బానసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడు తూ, ఘన విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ దోపిడి సొమ్ముతో సోషల్ మీడియాలో విచ్చలవిడిగా తప్పుడు ప్రచారం చేశారని అయినా కానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు అపూర్వ విజయాన్ని కట్టబెట్టిన ఓటర్లకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఈ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యక ర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఇది చారిత్రాత్మక విజయం, చరిత్ర గుర్తు పెట్టుకునే గెలుపు ఇది, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని, అనంతమైన అబద్దాలకు ప్రజలు చెప్పిన గుణపాఠం ఇది అని రెండేళ్ల ప్రజా పాలనకు, రేవంత్ రెడ్డి పరిపాలన, ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు కట్టిన పట్టం ఈ విజయం అని కాంగ్రెస్ పాలనకు తిరుగు లేదని నిరూపించారని అన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**మహాముత్తారం నవంబర్ 14 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల్లో ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సదవలి ఆధ్వర్యంలో, మహాముత్తారం మండల, కేంద్రంలో బాణ సంచ కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాలేశ్వర దేవస్థానం ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లుగౌడ్, మహి ళా మండల అధ్యక్షురాలు సుజాత, ex zptc చీడం బాపు, మహా ముత్తారం మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం రాజబాబు, మండల పార్టీ సెక్రటరీ మోత్కూర్ రవి, మహా ముత్తారం టౌన్ యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు మాడెం ప్రసాద్, మాజి వార్డ్ మెంబర్ తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాపు, కొండ గొర్ల బాపు, జాడిబాపు, కొమ్మెర రాజయ్య, చిట్టూరి అశోక్,గులాం పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు, కలవచర్ల రజాకర్, మారుపాక రాజేంద్రప్రసాద్, గుండాల మహేందర్, కొండా నితిన్, తదితరులు పాల్గొన్నారు.

### ఎంజీఎం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం




**గణపురం, నవంబర్ 14 (జనంసాక్షి) :** చెల్పూర్ లోని ఎంజీఎం పాఠశాలలో భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 14 శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లల పట్ల ఆయనకున్న అమితమైన ఇష్టం కారణం చేత దేశానికి ప్రధానిగా ఉన్నప్పటికీ ఎక్కడికి వెళ్లినా పిల్లలను ఆప్యాయంగా పలకరించే అతని స్వభావానికి గాను భారత ప్రభుత్వం 1954వ సంవత్సరం నుండి నెహ్రూ పుట్టిన రోజు ను బాలల దినోత్సవం గా జరుపుతుంది. అందులో భాగంగా పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులు కు క్రీడా పోటీలతో పాటు నృత్యాలు , నాటికలు, పాటలు, ,వ్యాసరచన పోటీలు మొదల గు కార్యక్రమాలు ప్రదర్శిస్తూ నెహ్రూ బోధనలను, దార్శనికథను ,ఉదాత్త భావాలను గుర్తు చేసుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ లలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో అందులో భాగంగా భూపాలపల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ను ఏసీబీ అధికారులు తనిఖీ చేశారు. ఇదిలా ఉంటే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏజెంట్ ద్వారా అక్రమాలు జరుగుతున్నాయని డాక్యుమెంట్లను వెరిఫికేషన్ చేశారు. రెండు గంటల పాటు ఏసీబీ అధికారులు కార్యాలయంలో డాక్యుమెంట్లను విడివిడిగా పరిశీలించారు. ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించడంతో ఒక్కసారిగా అధికార వర్గాల్లో ఆందోళన మొదలైంది.

# మహా యాగం ప్రాంగణాన్ని పరిశీలించిన డిసిపి అంకిత్ కుమార్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 14 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం లోని ఏకశిల స్కూల్ ఎదురుగా గ్రౌండ్ లో జరగబోయే దాంపత్య వ్రత మహాయాగము స్థలం ని ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శుక్రవారం పరిశీలించాడు. మహా యాగా ప్రాంగణం లో ఎలాంటి సంఘటనలు జరగకుండా, యాగం కి వచ్చే భక్తులకి మరియు ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పోలీస్ సిబ్బంది తో బందోబస్త్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరిశీలనలో డీసీపీ తో పరకాల ఏసీపీ సతీష్ బాబు, శాయంపేట సీఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

### బాలల దినోత్సవం సందర్భంగా

# కలెక్టరేట్‌లో శాంతి కపోతం ఎగురవేత

- బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ ప్రతినిధి నవంబర్14 (జనంసాక్షి) :** నేటి బాలలే దేశ భవిష్యత్ అని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు, 14 నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ , యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పోలీస్, మరియు ఎఫ్ఎం ఎంఎస్ఎస్ఎస్, డాన్ బాస్కో నవజీవన్ సమన్వయంతో కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బాల్యం అందమైనదని ఆ అనుభూతిని ప్రతి బాలుడికి బాలికకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికిపై ఉన్నదని, బాల్యదశ నుండే సత్ ప్రవర్తన, మానవతా విలువలు పెంపొందించి సన్మార్గంలో నడిపిస్తే బాలల దేశ భవిష్యత్ కు పునాది పడుతుందని అన్నారు. బాలల హక్కులకు భంగం కలుగకుండా, లింగ వివక్షత లేకుండా చూడాల్సిన అవసరం ప్రతి వ్యక్తిపై , కుటుంబం వ్యవస్థపై ఆధారపడి ఉందని, ఆ దిశగా కృషి చేస్తే నేటి బాలలను రేపటి ఆదర్శ సమాజ నిర్మాతలుగ తీర్చి దిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ హనుమకొండ ప్రాజెక్ట్ పరిధి అంగన్వాడీ ప్రీ స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాన్ని చూసి పిల్లలను అభినందించి వారికి బహుమతులు ప్రదానోత్సవం చేసి, శాంతి కపోతం,బెలూన్లు ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్ సందసాని రాజేంద్ర ప్రసాద్, మాజీ ఛైర్పర్సన్ అనితా రెడ్డి, సిడిపివో ఎం విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సీహెచ్ అవంతి, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ ఇక్తెదార్ అహ్మద్, డెమో అశోక్ రెడ్డి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం

### – జనగామలో ఘనంగా నిర్వహించిన విజయోత్సవాలు

**జనగామ ప్రతినిధి,నవంబర్ 14(జనంసాక్షి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గారు సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని, నేడు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఉత్సాహభరితంగా నిర్వహించబడాయి. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ విజయం ప్రజల తీర్పు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న విశ్వాసానికి ఇది ప్రతీక. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ తీసుకుంటున్న నిబద్ధతను ప్రజలు మరల ధృవీకరించారు. తెలంగాణ అంతటా కాంగ్రెస్ విజయ పథం కొనసాగుతుంది. విజయోత్సవాల్లో పటాకుల కార్యక్రమం, మితాయిల పంపిణీ, నాయకుల సందేశాలు జరిగాయి. జూబ్లీహిల్స్ విజయం రాష్ట్ర కాంగ్రెస్‌కు నూతన శక్తినిచ్చిందని, భవిష్యత్ ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో పార్టీని బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా పని చేస్తామని ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,జనగామ ,తరిగొప్పుల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, వగాలబోయిన యాదగిరి, డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్ బోట్ల నర్సింగరావు, నామాల శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి, జమల్ షరీఫ్, వంగల మల్లారెడ్డి, గాదెపక రామచంద్రం,బోట్ల శ్రీనివాస్,తుపాకుల రాములు, జంపన్న, జగదీశ్ ,మహిళా కాంగ్రెస్ నేతలు కళ్యాణి,శ్రీలత, అండాలు, రేణుక, పద్మ,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్,రఘు,రాజు, అరవింద్,శ్రీను, రమేష్,వివిధ గ్రామాల , వార్డుల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపుపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు





**బెల్లంపల్లి, నవంబర్ 14, (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచిపెట్టి వేడుకలు ఘనంగా చేసుకున్నారు.

**పాలకుర్తి, నవంబర్ 14(జనంసాక్షి) :** పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల- భాస్కర్, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు, కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు లావుడ్యా భాస్కర్, బండిపెల్లి మణెమ్మ, జలగం కుమార్ వీరమనేని నర్సింహరావు, గాదెపాక భాస్కర్, సలేంద్ర శ్రీనివాస్, పెనుగొండ రమేష్, కమ్మగాని నాగయ్య. మొలుగురి యాకయ్య. కత్తుల నరేష్. బై కానీ ఐలేష్. తదితరులు ఉన్నారు.



## మధుమేహ వ్యాధి పై అవగాహన సదస్సు

**నిర్మల్ బ్యూరో, నవంబర్14 (జనంసాక్షి) :** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిర్మల్ లో ఎండి డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దామెర రాములు నిర్మల్ బ్రాంచ్ అధ్యక్షులు మధుమేహ వ్యాధి గురించి విపులంగా ప్రసంగించారు. అధిక బరువు వాతావరణ కాలుష్యం పంటల్లో విపరీతంగా రసాయనాలు వాడటం జంక్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ లాంటి వి తినడం వల్ల , అధిక బరువు వలన మధుమేహ వ్యాధి ప్రబలుతుంది కాబట్టి జీవన శైలిలో మార్పు క్షేమకరమైన ఆహార అలవాట్లు ప్రముఖ పాత్ర వహిస్తాయి. మన ఆరోగ్యం మన చేతిలోనే ఉంటుందని కూర్చుని తినడం కాదు పనిచేసే సమయానికి ఆహార నియమాలు పాటించి శరీరాన్ని ఫిట్టుగా ఉంచుకుంటే సరిపోతుందని తెలిపారు. ఈ సదస్సులో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గోపాల్ సింగ్ ఆర్ ఎం ఓ మరియు డాక్టర్ సి రవికుమార్ డాక్టర్ ముఖేష్ డాక్టర్ బి రవి డాక్టర్ రణీత్ డాక్టర్ దయాకర్ నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులు సాహసాలతో కూడిన విద్యలో ముందుండాలి

**ఖానాపూర్ మండల విద్యాధికారిణి సంధ్యారాణి**



**ఖానాపూర్ రూరల్ 14 నవంబర్ (జనం సాక్షి):** విద్యార్థులు విద్యాతో పాటు సాహసాలతో కూడిన విద్యలో ముందుండాలి అని ఖానాపూర్ మండల వి ద్యా ధి కా రి ణి సంధ్యారాణి అన్నారు. శు క్రవారం స్థానిక కృష్ణవేణి హై స్కూల్ లో బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ వారిచే నిర్వహించిన అడ్వెంచర్ కార్యక్రమం లో మండల విద్యాధికారిణి బి సంధ్యారాణి పర్యవేక్షించారు. ఈ అడ్వెంచర్ లో విద్యారులు అంత ఉత్సాహంగా పాల్గొన్నారు అని అన్నారు. ఈ అడ్వెంచర్ నిర్వహించిన నిర్వహించిన పాఠశాల డైరెక్టర్,ఉపాద్యాయు బృందాన్ని ఆమె అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ కీర్తి మాట్లాడుతూ ఈ అడ్వెంచర్ ద్వారా విద్యార్థులలో భయం తొలిగి పోయి చదువు పై ఏకాగ్రత పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పిల్లల తల్లిదండ్రుల కు పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్,నుకియా అంజూమ్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు బియన్ రెడ్డి పేరు నామకరణం చేయాలి

**మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించిన ఎంసిపి ఐ(యు)జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**



**గూడూరు,నవంబర్14(జనంసాక్షి):** శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరణం చేసి, సూర్యాపేట జిల్లాకు బి.యన్. రెడ్డి పేరు పెట్టాలని ఎంసిపిఐ(యు)మానుకోట జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో ఎంసిపిఐ(యు) నాయకులతో కలసి నవంబర్ 19న ఇందిరాపార్క్ హైదరాబాదులో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలనీ కరపత్రాలను ఆవిష్కరించినారు. ఈసందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ ఇటీవల సూర్యపేట జిల్లాకు చెందిన రామిరెడ్డి దామోదర్ రెడ్డి, పేరును శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువకు నామకరం చేస్తానని ఆయన సంతాప సభలో నేటి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రకటించడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్జి,ల్లా మండల నాయకులు కటకం బుచ్చిరామయ్య,దారావత్ రవి, పిట్టల నవీన్కం,జర్ల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిని అభినందించిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, నవంబర్ 14, (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేసిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఇంచార్జి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే, సోదరుడు గడ్డం వినోద్ అభినందించారు. ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బిఆర్ఎస్ అబద్దాల ప్రచారానికి తెర పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్దే మంత్రంగా ప్రచారం చేసి గెలుపుకు బాటలు వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి వివేక్ వెంకటస్వామి కృషితో కాంగ్రెస్ పార్టీ గెలుపుబాటలో పయనించిందన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, బెల్లంపల్లి పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి, నాయకులు దావ రమేష్, చిర్రం రమేష్ ఉన్నారు.

## విజయ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**నిర్మల్ బ్యూరో, నవంబర్14,( జనంసాక్షి) :** నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పరిపాలన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్రధారణ చేసి తరగతుల్లో పాఠాలు బోధించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పాఠశాల జనరల్ సెక్రటరీ, జిల్లాఒలింపిక్ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అంబరాణి ముధుల్కర్, ట్రెజరర్ ఆడెపు సుధాకర్, కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సామ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏపీవోగా రజియా సుల్తాన



**బెల్లంపల్లి, నవంబర్ 14, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండల ఏపీవోగా రజియా సుల్తాన శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీవోగా పని చేసిన ఎస్టర్ డేవిడ్ బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో మందమర్రి ఏపీవోగా పనిచేసిన రజియా సుల్తాన బెల్లంపల్లి మండలానికి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది. ఉపాధి హామీ పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అందరి ప్రశంసలు పొందారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రజియా సుల్తానను కార్యాలయ సిబ్బంది అభినందించి, స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏపీవో రజియా సుల్తాన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పనులను పారదర్శకంగా నిర్వహిస్తానని, ఉపాధి పనులను వేగవంతం చేస్తానని, కూలీలందరికి ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.

## జీపీ భవనాలకు ఎమ్మెల్సీ భూమిపూజ



**పెంచికల్ పేట్ నవంబర్, 14 (జనంసాక్షి) :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. పల్లెల్లో ప్రజలకు మెరుగైన పాలనా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా,కొత్త గ్రామ పంచాయతీ భవనాలను నిర్మిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పెంచికల్ పేట్ మండలంలోని బొంబాయిగూడ మరియు చేడ్వాయి గ్రామలలో సుమారు రూ. 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ దండే విఠల్ శంకుస్థాపన చేశారు. చేడ్వాయి గ్రామానికి చెందిన చింతపూడి సత్తయ్య ఇద్దరు కుమార్తెలకు ఇచ్చిన మాట ప్రకారం చెరో 25వేల రూపాయలు బాండ్ వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆల్బర్ట్ ఎం ఈ. ఓ, రమేష్ బాబు,ఏ పీ. ఓ. సతీష్, నాయకులు, సముద్రాల రాజన్న , చౌదరి. శ్రీనివాస్. అతహ బేగ్, గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి




**పరకాల, నవంబర్ 14 (జనం సాక్షి):**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల చైతన్య సదస్సు శుక్రవారం రోజున ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్వీ కాలేజ్ చైర్మన్ శ్రీనివాస్ చారి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సంతోష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు బొజ్జ హేమంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ప్రారంభించిన ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా**

**నర్సంపేట నవంబర్ 14 ( జనం సాక్షి ) :** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం 25 వ మండల పూజ మహోత్సవ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25 వ (పంచవింశతి) మండల పూజ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో దేవాలయంలో మహాగణపతి హోమంతో మొదలైన పూజలు ఓంకార ధ్వజారోహణ గోపూజ, సుదర్శనహోమం ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవాలయం ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, అధ్యక్షుడు సైఫా సురేష్ మాట్లాడుతూ తెలంగాణలో మినీ శబరిమలైగా నర్సంపేట అయ్యప్ప దేవాలయం మారుతున్నదని



పేర్కొన్నారు.శబరిమలై తలపించే విధంగా 3 కోట్ల నిధుల దాతల సహకారంతో దేవాలయం అభివృద్ధి సుదరీకృతం అవుతున్నదని తెలిపారు.దీక్ష సమయంలో ఇరుముడి సమర్పించే భక్తులకు ప్రత్యేక వసతుల ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు.2000 లో ప్రతిష్ఠించిన దేవాలయం నేడు సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకలు ప్రారంభం కావడం ఈ ప్రాంతానికి మరింత భక్తిభావం మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. శబరిమలైలో జరిగే విధంగా నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో శాస్త్రోత్తంగా పూజల నిర్వహణ జరుగుతున్నదని వివరించారు. మండల పూజల ప్రారంభం నుండి మొదలై ఈ నెల 15 ఉత్తర నక్షత్ర పడిపూజ,22 న పుష్పాభిషేకం, పడిపూజ, డిసెంబర్ 1,2,4,6 తేదీలలో దేవాలయ స్థల,ఇతర దాతలతో పడిపూజల నిర్వహణ,డిసెంబర్ 8 న గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పల్లివేట కార్యక్రమం ఉంటుందన్నారు.9 వ తేదీన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే,వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ దంపతులతో మాదన్నపేట చెరువు వద్ద అయ్యప్పస్వామి పంబా ఆరాట్ మహోత్సవం, పంబాసద్ది మహా అన్నదాన కార్యక్రమం,పడిపూజ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 12 న పడిపూజ,సిల్వర్ జూబ్లీ మహోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజల్లో 16 న సహస్ర కలిశాభిషేకాల మహోత్సవం,17 న హరిహర సహిత, సుబ్రమణ్యస్వామి, శాస్తా సహిత సువత్సల ఆంజనేయ స్వామి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు,18 స్థల దాతలతో పడిపూజ కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## అనాధ పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 14 (జనం సాక్షి ) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఉరుసులో గల ఏసుక్రీస్తు విశ్వాసుల సంఘం 33వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం హనుమకొండ సుబేదారి అశుతం ఆశ నిలయం లోని అనాధ పిల్లలకు సుమారు లక్ష రూపాయల విలువ గలిగిన నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రెవరెండ్ వైయస్ రాజశేఖర్ మాట్లాడుతూ చర్చి వార్షికోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం పేదలకు అన్నదానం తో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చర్చి అధ్యక్షులు కలకోట్ల షడ్రక్ మాట్లాడుతూ తాము ప్రతి సంవత్సరం ఈ విధంగా చేస్తున్నట్లు చెప్పారు. సంఘ సహోదరులు మాణిక్యం మాట్లాడుతూ పేదలకు నిరంతరం సేవ చేస్తూ వారి క్షేమం కోసం చూడాలని ఏసుక్రీస్తు చెప్పిన విధంగా తాము పాటిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ వేల్పుగొండ దేవిడ్, జాయింట్ సెక్రెటరీ కలకోట్ల భరత్ ట్రెజరర్ రేణిగుంట్ల రాజు, యాకూబ్ రవీందర్ విజయ్ కుమార్, ఆకుల, సంజీవయ్య, కలకోట్ల సంపత్, గాదె యాకూబ్, తోపాటు, స్త్రీల సమాజం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు ఘన నివాళులు



**శాయంపేట, నవంబర్ 14 (జనం సాక్షి) :** భారతదేశాన్ని సున్నా నుండి శిఖరాగ్రానికి తీసుకెళ్లిన, ఆధునిక భారతదేశ సృష్టికర్త పండిట్ జవహ ర్ లాల్ నెహ్రూ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం నెహ్రూ జయంతి వేడుకలు శాయంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శానం కుమారస్వామి ,మారేపల్లి రాజు, రాజేందర్, కట్టయ్య, గోపాల్ రెడ్డి, వీరన్న, రంగారెడ్డి, కుమారస్వామి, బాసని శంకర్, ప్రకాష్ ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ములుగు ప్రతినిధి, నవంబర్ 14(జనంసాక్షి) :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా గ్రంథాలయ సంస్థ ములుగు నందు చైర్మన్ బి రవి చందర్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డీఈవో) సిద్ధార్థ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పిఏసిఎస్ చైర్మన్ సత్తిరెడ్డి, ఏటిఎంఎ చైర్మన్ రవీందర్ రెడ్డి, టాస్, ఉలాస్ కో ఆర్డినేటర్ కృష్ణ బాబు వీరందరూ విచ్చేసి మొదటిగా జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్, జవహర్ లాల్ నెహ్రూ మరియు సర్వస్వతి అమ్మవారి చిత్రపటాలకు పూలమాల వేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించడం జరిగినది. చైర్మన్ బి రవి చందర్ మాట్లాడుతూ, గ్రంథాలయానికి విచ్చేస్తున్న పాఠకులకు అన్ని సౌకర్యాలు అనగా వారు కోరిన పుస్తకాలు, ఫర్నిచర్, టాయిలెట్ బ్లాక్స్, నూతన భవనము



ఏర్పాటు చేయడంతోపాటు బోరు మరియు షెడ్ వేపించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు ములుగు జిల్లాలో ఉన్న విద్యార్థి విద్యార్థినిలు ఇట్టి గ్రంథాలయాన్ని ఉపయోగపరచుకోవాలని కోరుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రజా ప్రతినిధులు, గ్రంథాలయం సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్, గ్రంథ పాలకులు బి సమ్మక్క మరియు గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా కమిటీలో వెంకటాపూర్‌కు చెందిన ఇద్దరికి చోటు



**ములుగు/వెంకటాపూర్,నవంబర్14 (జనం సాక్షి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నుంచి కల్లు గీతా కార్మిక సంఘంలో మండలానికి చెందిన ఇద్దరికీ చోటు లభించింది.వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన పులి రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపిక కాగా, మండలంలోని లక్ష్మీదేవిపేటకు చెందిన మామిండ్ల సంపత్ గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎంపికయ్యారు.ఈనెల 8న జరిగిన జిల్లా మహాసభలో వారిని ఎంపిక చేసినట్టు కల్లుగీతా కార్మిక సంఘం గౌరవ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్,జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన రవి గౌడ్,జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా మండలంలోని కల్లుగీతా కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీల సత్తా చాటాలి

**పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్**



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 14 (జనంసాక్షి) :** తెలంగాణలో పద్మశాలీల జనాభా ప్రకారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని, ఎన్నికల్లో పద్మశాలిలా సత్తా చాటు తామని తెలంగాణరాష్ట్ర పద్మశాలిసంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజకుమార్, గౌరవాధ్యక్షుడు మాజీ ఎంపీపీ వేముల బాలరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారంరోజున చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ పద్మశాల సంఘం ఇన్చార్జి గజ్జల దామోదర్ కుటుంబసభ్యులను మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీల జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సుపరిచితస్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. పద్మశాలి కులస్తులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా మరింత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చా రు. బిసి రిజర్వేషన్లకు పద్మశాలి సంఘం ఎల్లవేళలా మద్దతు ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియాఇన్చార్జి చింతకింది కృష్ణమూర్తి,నియో జకవర్గ ఇన్చార్జ్ గజ్జల దామోదర్, జిల్లా, మండల నాయకులు పేరాల నాగభూషణం,రఘునాథ్ పల్లి మండల అధ్యక్షుడు కరిమికొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ ఉద్యోగిపై కలెక్టర్ కు ఫిర్యాదు

**అహ్మద్ ఖాన్**



**మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 14 (జనం సాక్షి):** ఒక వైపు దేశవ్యాప్తంగా వక్ఫ్ఆస్తుల పరిరక్షణకై ముస్లింలంతా పోరాటం చేస్తూ ఉంటే, మరోవైపు తెలంగాణ పల్లెల్లోని చిన్నచిన్న ఖబరస్థాన్, మసీదుల ఉమీద్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ కొరకు ఇమామ్, మౌజన్ల ను వేధిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న మహబూబాబాద్ లోని వక్ఫ్ ఉద్యోగిపై తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం వక్ఫ్ బోర్డు ఉద్యోగులు ఎవరైనాడబ్బులు అడిగినా, తక్షణమే అక్కడి కలెక్టర్ కు ,పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నాన్నారు. అలాగే మహబూబాబాద్ లో ఒక ఉద్యోగి ఒక మసీదుకు 1500, ఖబరస్థాన్ కు 1500 రూపాయల చొప్పున వసూలు చేయడం వల్ల డబ్బులు కట్టలేక పల్లెటూర్లోని చిన్న మసీదుల ఇమామ్ లు కొందరు ఆ మసీదులను రిజిస్ట్రేషన్ చేయడానికి వెనుకడుగు వేస్తున్నారన్నారు.ఇది రాబోయే ముస్లిం సమాజానికి మంచిది కాదు అన్నారు. ఉమీద్ పోర్టల్ లో వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ కై లక్షలాదిమంది ముస్లింలు, స్వచ్ఛంద సంస్థలు తమ సొంత డబ్బులతో తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, జనాన్ని జాగృతం చేస్తుంటే, వక్ఫ్ బోర్డు లోని కొందరు ఉద్యోగులు మాత్రం ఇలా లంచాలకు పనిచేయడం క్షమించరాని నేరమన్నారు.

## వాస్విక్ ఫౌండేషన్ 6 వ వార్షికోత్సవం

**జనగామ (ప్రతినిధి,నవంబర్ 14(జనంసాక్షి):** వాస్విక్ ఫౌండేషన్ 6 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లాలోని బ్రమరాంబ కన్వెన్షన్ హాల్ లో ఉత్సవాలని గణంగా నిర్వహించడం జరిగినది. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ అధ్యక్షతన ఈకార్యక్రమానికి... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరు కాగా...డీసీపీ రాజ మహేందర్ నాయక్ , మాజీ సీబీఐ జెయింట్ డైరెక్టర్ జే డి లక్ష్మీనారాయణ, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందిస్తూ జనగామ జిల్లానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవలు అందిస్తుంది కరోనా సమయంలో అనేక సేవలందించారు అని తెలుపుతూ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ కలకలం విజయవంతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## కాలనీలోని సమస్యలను పరిష్కరించాలి

**డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నే లాజర్**



**మంగపేట నవంబర్ 14(జనంసాక్షి) :** మండలంలోని రమణక్కపేట దళిత కాలనీలో ప్రజలు త్రాగునీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని త్రాగునీరు సమస్యను పరిష్కరించాలి అని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కర్నే లాజర్ ఎంపీడీవో బద్రు కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా కర్నే లాజర్ మాట్లాడుతూ కాలనీవాసులు ఉదయం పనికి వెళ్ళి వచ్చి సాయంత్రానికి ఇంటికి రాగానే త్రాగునీరు పట్టుకోవాలంటే మిషన్ భగీరధ నుండి వచ్చే త్రాగునీరు ఒక్క రోజు వస్తె మరొకరోజు రావడం లేదని అన్నారు.